
# పోచుకోలు రాయుడు



"ఒరే! నా పందరూపాయల నోటు ఎవడో కొట్టేశాడురా!"

"ఓరి నీడుంపతెగ! అంత కేర్లెస్‌గా వుంటే ఎట్టారా! పోనీ ఆ నోటు నెంబర్ నోటు చేసుకున్నావా? ఎంక్వయిరీ చేదాం!"


"ఆఁ! రాశారా!"

"ఎక్కడ?"

"ఎక్కడా పేపర్ దొరక్కపోతే దానిమీదే తెల్లగా వుండే ఖాళీస్థలంలో రాశారా!"

టి. శ్రీ విజయదత్ - శికింద్రాబాద్.

ఈ శీర్షిక క్రింద పాఠకులు జోక్సు పంపితే వేస్తాము.




దండమూడి మహీధర్

అవును, మీకు ముందుగా చెప్పటమే మంచిది — లేకపోతే మా శ్రీమన్నారాయణంటే మీరు మరోలా భావించవచ్చు — పేరును బట్టి! కాని అలా కాదు! కాదని ఎందు కంటున్నా నంటే వాడు నాకు తమ్ముడు లాంటి వాడు... ఒక ఊరు కాకపోయినా చిన్నప్పటి నుంచి కాలేజీ చదువు దాకా ఒకే చోట చదువు కున్నాం! అందుకని వాణ్ణి గురించి భ్రమ పడ వద్దంటున్నాను. మీలో చాలా మందికి మా వాణ్ణి గురించి తెలిసే ఉంటుంది! ఎందుకంటే వాడు చూస్తుండగానే మనుషుల్ని మచ్చిక చేసు కుంటాడు. వాడి జీవితోద్దేశ్యాల్లో మొదటిది: 'హౌ టు విన్ ఫ్రెండ్స్ అండ్ ఇన్‌ఫ్లూయెన్స్ ది పీపుల్!' దీని కోసమే వాడు పని లేకనే సందు గొందుల వెంట తిరుగుతాడు. పడతు లుండేచోట మసులుతుంటాడు; వాళ్లు వినేటట్లుగా 'రాక్ యన్ రోల్' పాడతాడు — నాలుగు రోడ్ల కూడలిలో నిల బడి ప్రతి వాళ్లనూ పరీక్షగా పరికిస్తాడు. పరికించి 'హల్లో' అంటాడు. అని అనేక విషయాలు ఏకరువు బెడతాడు.. పాలిటిక్సు, సైకాలజీ, ఎస్ట్రాలజీ, హోమియో వైద్యం — ఒకటేమిటి, అనేక విషయాలు మాట్లాడతాడు. మా వాడికి ఆడవాళ్లంటే అమితాసక్తి! వయస్సు భేదం గాని, అంద చందాల తారతమ్యాన్ని గురించి కాని ఆటే పట్టింపు లేదు! ఆడవాళ్ల విషయాలు ఆడవాళ్ల కంటే ఎక్కువ తెలుసు! వాళ్లను ఆదుకోవటానికి సర్వదా సన్నద్ధు డవుతాడు. అంతే కాదు — పిల్లల్ని ఎలా పెంచాలో, భర్తల్ని ఎలా అదుపులో ఉంచుకోవాలో కూడా వాళ్లకు వివరించి చెబుతాడు!

ఇలాంటి ఘనుడు మా వాడంటే! ఈ విషయా లన్నీ మీకు చెప్పి ఉండక పోదును — ఎందు కంటే: వాడు నాకు

తమ్ముడు లాంటి వాడు; ఇంతే కాదు, వాడు నాకు గురుతుల్యుడు కూడాను! చెప్ప మంటే చెబుతాను! వాడు నాకు ప్రేమించటం నేర్పాడు! కాని నా ప్రేమ విఫల మైపోయిం దనుకోండి, అది వేరే విషయం! క్రిందటి ఆదివారం నాడు నాకు వాడు విజయవాడ స్టేషను లో తారసపడి నన్ను హైద్రాబాద్ దాకా లాక్కెళ్లి. అక్కడ నన్ను నానా పాట్లకు గురిచేసి ఉండకపోతే ఇన్ని విషయాలు మీకు చెప్పి ఉండక పోదును! ఎలాగైనా వాడు మరి నాకు సోదరు డాయె, పైపెచ్చు గురుతుల్యుడు కూడాను!

ఇంతకు ముందు వాడంటే నాకు సదభిప్రాయం లేకపోయినా, దురభిప్రాయం మాత్రం లేదు. రకరకాల కబుర్లు పోగు చేసుకొని గుంటూరు నుంచల్లా విజయవాడ వచ్చే వాడు. (మా వాడికి విజయవాడ — గుంటూరు లైను లో టికెట్ అవసరం లేదు! టీ. సీ. లంతా వీడికి ముఖ్యాతి ముఖ్య స్నేహితులు) వచ్చి నా చదువు చెడగొట్టి — కాలేజీ మాన్పించి సినిమాకు బయల్దేర దీసే వాడు! వాడు విజయవాడ వచ్చాడూ అంటే అన్ని ఖర్చులు నేనే భరించాలి! ఒక వేళ నా దగ్గర డబ్బు లేదని తెలిస్తే— కృష్ణ లంకలో ఉన్న మేనమామ కొడుకును ఉద్ధరించే వాడు! వాడికీ తెలుసు— వీడు ఉద్ధరింపు గాడని! 'లీలా మహల్' లో ఏ సినిమా ఉంటే ఆ సినిమా చూయించి తను చక్కా మరల కృష్ణ లంక బ్రిడ్జి దాటి వెళ్లి పోయే వాడు! విజయవాడ వస్తే మన వాడు కనీసం ఒక్క సినిమా చూడందే గుంటూరు బండెక్కడు! ఇది వాడి నియమం!

మా వాడు వేసిన పాచిక పారక నా ప్రేమ ఉదంతం భంగమైన తొలిరోజు లవి! అప్పటికే వాడు నాలుగైదు పర్యాయా లొచ్చి వెళ్లాడు. వచ్చినప్పుడల్లా నన్ను ఊరడించి వెళ్ళే వాడు! నిజం ఎందుకు చెప్పక పోవాలి — నాకు మాత్రం ఊరట కలగలేదు! ఆ అమ్మాయి అందమైన మొహము నాకు మాటి మాటికీ గుర్తు కొస్తుండేది; చదువు మీద ధ్యాసే పోయింది! హాస్టల్లో వాళ్లంతా నాకు పిచ్చెక్కిందను కున్నారు! నిద్రలో — 'లలితా! మై డియర్! నన్ను పెళ్లి చేసుకోవూ?' అని కలవరిస్తూ ఉండే వాణ్ణట! వాళ్ల కేం తెలుసు: నేను గుంటూరులో బ్రాడీపేట మూడో లైన్, పదహారో అడ్డ రోడ్డు మలుపు మీదున్న ఒక పొగాకు కంపెనీ మేనేజరు గారి ఏకైక పుత్రిక— లలితను — మా వాడు చెప్పిన మీదట ప్రేమించా నని! అయినా నా ప్రేమ విఫలం కావలసింది కాదు :— మా వాడు చెప్పరాని అబద్ధాలు చెప్పేశాడు — ఆ పొగాకు కంపు గొట్టే లలిత తండ్రికి! 'ఉరేయ్! నేను చదివేది బి. యస్సీ.



అయితే యం. బి. బి. యస్ అని ఎందుకు చెప్పావురా?' అని అంటే — 'అసలు విషయం బయటపడే లోపల పిల్ల మచ్చిక అవుతుం దనుకున్నాను — కాని ఈ లోపలే పిల్ల తండ్రి ఇలా వాళ్లనూ వీళ్లనూ అడిగి కూపీలు తీస్తాడని ఎవరు కల గన్నారు?' అన్నాడు!

ఇక నేను గుంటూరు మొహం చూడనని మావాడితో ఖచ్చితంగా చెప్పేశాను! అప్పుడు వాడేమన్నాడో తెలుసా?.... 'నా జీవితంలో ఇలాంటివి లక్షా తొంభై జరిగాయి! ఇంతమాత్రానికే నిరాశపడితే ఎలాగు? నేను రోజు కొకర్ని ప్రేమిస్తాను! నాకు ప్రేమించటం హాబీ లాంటిది!....అందుకే పెళ్లి చేసుకోలేదు! కనీసం ఒక లక్ష రూపాయి లయినా కట్నంగా దొరక్కపోతే నేను పెళ్లి చేసుకునేదేలేదు!' అన్నాడు! నన్ను ధైర్యంగా ఉండమన్నాడు! నర్గిస్‌లాంటి పిల్లా. పిల్లతోపాటు మంచి ఆస్తీ లభించే సంబంధం చూసే భారం నాదని భుజం తట్టి నాకు హామీ ఇచ్చాడు!

'మరీ నీ మనస్సేమీ బాగున్నట్లు కన్పించటంలేదు — పద స్టేషన్ దాకా వెళ్లి వద్దాం!' అన్నాడు. ఓరోజు గుంటూరునుంచి వచ్చి! సరేలెమ్మని బయలుదేరాను! తీరా స్టేషను కొచ్చాక.... నన్ను హిగ్గిన్‌బాదమ్స్ దగ్గర నిల్చోబెట్టి— వెళ్లి హైద్రాబాదుకు రెండు టిక్కెట్లు తెచ్చాడు! అప్పుడే ప్లాటుఫారంమీద



"పదిరూపాయి లిమ్మంటున్నావ్! స్నేహితులకి అప్పిస్తే స్నేహం చెడిపోతుం దనీ, ఎప్పుడూ ఇవ్వకూడదనీ నిశ్చయం చేసుకున్నానే!"

"అయితే మరీమంచిది. ఇయ్యి. మనకెప్పుడూ స్నేహం లేదుగా!"

జి. టి. వచ్చి నిలబడింది! నేనెప్పుడూ జి. టి. మొహం ఎరగనట్టు నన్ను వాడు ఈచివరనుంచి ఆచివరిదాకా నడిపిస్తూ — దాంట్లో ప్రయాణం చేసే రకరకాల మనుష్యుల్ని గురించి వివరించసాగేడు! ముఖ్యంగా ఆడవాళ్లను గురించి! వాళ్లంటే మావాడికి ఆసక్తని చెప్పానుగా? 'ఏం బ్రదర్! ఈ ట్రెయిన్‌లో మనం హైద్రాబాద్ వెళ్తే ఎలా ఉంటుంది!' అన్నాడు మధ్యలో ఆపి! 'బాగానే ఉంటుంది' అన్నాను యాదాలాపంగా! ఇంకేముంది వాడు నన్ను ఒక కంపార్టుమెంటులోకి బలవంతంగా లాక్కెళ్లి కూర్చోబెట్టి — జేబులోనుంచి టిక్కెట్లు తీసి చూయించాడు! 'ఏం - ముందుగా

నాకు చెప్పావుకాదు!' అన్నాను: 'ఏం లేదు! వస్తావో రావో నని!' అన్నాడు!

'మరి హైద్రాబాద్‌లో ఎవరు మనకు దిక్కు?' అని ప్రశ్నించటం తరువాయి. వాడు చెప్పుకపోయాడు:

'జాగీర్దారుగారి కొడుకు ఒకడు మనకు మంచి ఫ్రెండులే! పెన్ ఫ్రెండ్! ఎన్నో ఉత్తరాలు రాశాడు — హైద్రాబాదు రమ్మని! పడిందికాదు! ఎలాగైతే నేం.... ఈనాటికి ఆ కోరిక తీరింది!.... వాడికి ఒక్క హిమాయతునగరులోనే ఐదు బిల్డింగ్ లున్నాయట! బోలెడు మంది నౌకర్లు! రకరకాల కార్లు! ఇంక మన కేంకావాలి! సుష్టుగా భోంచేసి ఒక కార్లో తిరుగుదాం; సినిమాలు చూద్దాం; సాలార్‌జంగ్ మ్యూజియం. గోల్కొండ కోటా — ఒక టేమిటి అన్నిటినీ చుట్టబెడదాం! మన 'పెన్ ఫ్రెండు' అండ ఉండగా మనకేమిటి లోటు!.... ఆ భారం నాది! నువ్వు విచారించకు! నిశ్చింతగా.... ఈ ముసలాయనవేపు తలబెట్టి పడుకో! రేపుదయానికి గాని హైద్రాబాదు చేరం!"

నేను సరేలెమ్మని పడుకున్నాను. కాని.... నిద్రపడితేగా? .... మా వాడు ఒకటే సణుగుడు — పెట్టిలో కూర్చున్న వాళ్ళందరితోనూ — తన గొప్పలు చెప్పుకున్నాడు; తన తాతలు నేతులు తాగారనీ, మీసాలమీద నిమ్మకాయలు నిలబెట్టే వారనీ — ఇలాంటివే ఏవేవో!

ఎలాగయితేనేం మావాడు పెట్టిలో ఉన్న వాళ్ళందర్నీ పరిచయం చేసుకున్నాడు—: ఆడా—మగా, పిల్లా టీరకాయా అందరితోనూ!

'ఏమమ్మోయ్, మీ ఆయన జాగ్రత్త!' అని మూలన కూర్చున్న ఒక పడుచు అమ్మాయకు సలహా చెప్పాడు. 'ఏంరోయ్! డుంబూ' అని రెండోవరసలో కూర్చున్న దంపతుల చిరంజీవిని పలకరించి ఆ దంపతులను మచ్చిక చేసుకున్నాడు!

తెల్లవారేప్పటికి మా వాడందరికీ పరిచితు డయిపోయాడు! అందరూ ఎంతో ఆప్యాయంగా మాట్లాడుతున్నారు! మావాడు మహా సరదాగా ఉన్నాడు! మధ్య మధ్యన నావేపు అతి ధీమాగా చూస్తున్నాడు — 'నా ప్రతిపత్తిని గుర్తించావా? అన్నట్లు!

మావాడిని నేను గుర్తించటమా. మానటమా అని సందిగ్ధావస్థలో ఉండగానే రైలువచ్చి సికింద్రాబాదు స్టేషనులో ఆగింది. 'నీకు భగవంతుడు అఖండమైన మేధస్సును ప్రసాదించాడురా!' అని అనుకుంటున్న సమయానికే — మావాడు మా పక్కన కూర్చున్న ముసలాయనతో దెబ్బలాటకు దిగాడు.

మావాడు హుషారుగా వున్నప్పుడు ఎంత ధారాప్రవాహంగా మాట్లాడుతాడో, మాటకు మాట వచ్చినప్పుడు అంత ఉధృతంగా ఉద్రేకపడతా డవి వా కారో



గానే తెలిసింది. ఆ ముసలాయనతో మావాడు దెబ్బలాడటానికి సిద్ధపడ్డాడు. నలుగురూ ఆపితే ఆగిపోయాడు.

హైద్రాబాద్ స్టేషన్‌లో దిగి బయటికి వస్తూవస్తూ మావాడొక తెలివి తక్కువ పని చేశాడు. సామానుతో ప్లాటుఫారం మీద నిల్చున్న ఆ ముసలాయన్ను మావాడు వెనకగావెళ్ళి నాలుగు గుద్దులు గుద్ది బయటికి పరుగు లంకించుకున్నాడు. నన్నుకూడా వాడితో పరుగెత్త మన్నాడు; కాని నాకు కొంచెం అలా చేయటం ఎబ్బెట్టుగా తోచి నెమ్మదిగా నడిచి వస్తున్నా. ఇంకేముంది — వెనకగా ఆ ముసలాయనొచ్చి నన్ను అదేపనిగా జపురుకున్నాడు. వాళ్లూ వీళ్లూ పట్టుకున్నాకగాని ఆయన ఆగలేదు. అంతా ఏమి టన్నారు? వీడి జతగాడు నన్ను కొట్టా డన్నాడు ముసలాయన! 'బాగుబాగు!' అని పోగయిన నలుగురూ ముసలాయన్ను నాలుగు జాడించారు. దాంతో నేను బయటపడ్డాను!

'ఎంత తప్పుపని చేశావురా బ్రదర్!' అని అందా మనుకున్నా; కాని అలా అంటే వాడు — గంటసేపు సొద పెడతాడని తెలీటంచేత — స్టేషన్ బయట నిల్చున్న మావాణ్ణి — 'తరువాత కార్యక్రమం?' అన్నాను.

'కొన్ని క్షణాల్లో ఆరంభమవుతుంది!' అని అద గొంతుతో పలికి రిక్షాను పిలిచాడు. రిక్షా వచ్చింది. జేబులో వున్న



"ఒక మాత్ర కడుపు నొప్పికీ, రెండోది తలనొప్పికీ!"

"అయితే డాక్టర్ బాబు! గొంతులోంచి దిగిపోయినాక ఏది ఎటు వెళ్ళాలో వాటి కెలా తెలస్తదండి?"

---

వాడి 'పెన్ ఫ్రెండ్' ఇంటి చిరునామా ఒకటికి రెండుసార్లు వల్లెవేసి 'హిమాయత్ నగర్ చౌరాస్తాకో క్యాలేతా!' అని తురకంలో అడిగాడు రిక్షావాణ్ణి! ఎట్లాగయితేనేం రెండు రూపాయల దగ్గర్నుంచి బేరమాడి రూపాయికి మాట్లాడాడు.

ఇద్దరం హిమాయత్ నగర్ చేరుకున్నాం. అతి కష్టంమీద మావాడి 'పెన్ ఫ్రెండు' ఇల్లు పట్టుకున్నాం. నిజంగా ఆ ఇల్లు చూట్టానికి బ్రహ్మాండంగా ఉంది. బయట పెద్ద ఇనపగేటు! లోపల రకరకాల పూలచెట్లు!.... పోర్టికో మీదుగా లతలు పాకాయి!.... ఇంకొంచెం లోపల డ్రాయింగ్ రూం.... సోఫాలు.... గోడలమీద ఏవేవో రకరకాల బొమ్మలు!

గేటు ముందు నిల్చొని మావాడు 'పెన్ ఫ్రెండు' పేరుపెట్టి పిలిచాడు. నౌకరు బయటికొచ్చి 'ఎవరూ ?' అన్నాడు. మావాడు మళ్లీ మహాధీమాగా వాడి ఫ్రెండు పేరు చెప్పాడు!

ఇంతలోకే లోపల్నుంచి...ఒక ముసలాయన బయటి కొచ్చాడు!....అరే! ఆ ముసలాయనే....రైల్లో మావాడు దెబ్బలాడేడు; ప్లాటుఫారంమీద వాడు నాలుగు తన్ని పరుగెత్తగా — నా వల్ల హూనం చేసిన ముసలాయన! నేను మావాడిని గిల్లి అటు చూపించాను!

'బాబోయ్!' అని మావాడు ఒకటే పరుగు:

నాకేమీ పాలుపోలేదు! అక్కడే నిల్చుండి పోయ్యాను. ఆ ముసలాయన వచ్చి నా చొక్కా పుచ్చుకొని — 'ఇక్కడికూడా వచ్చారా మీరు ?' అన్నాడు.

ఈ ముసలాయన నన్ను లోపలికి తీసుకెళ్లి పచ్చడిచేసి పంపుతాడుగాబోలనుకున్నాను! కాని అలా చెయ్యలేదు. నేను చెప్పినదంతా విని — లోపలికి తీసుకెళ్లాడు.

తీరా విచారిస్తే — మనవాడి 'పెన్ ఫ్రెండ్' ఎవరయ్యా అంటే ఆ జాగీర్దార్‌గారింట్లో చెట్లకు నీళ్ళుపోసే నౌకరు కొడుకట!

ఎవరైతేనేం — అతడు నాకు ఫ్రెండయ్యాడు; జాగీర్దార్‌గారు — అంటే జాగీరంతా కరిగిపోయాక మిగిలిన ఆ ముసలాయన — రెండు రోజులు తనింట్లో వుంచుకొని — హైద్రాబాదంతా చూపించి మళ్లీ విజయవాడ పంపించాడు.

ఆ తరువాత మావాడు నాకు కన్పించలేదు. నావద్దకు రావటం మానేశాడు. ఎందుకయినా మంచిది చెబుతున్నా — మావాడు కన్పిస్తే మటుకు కొంచెం జాగ్రత్తగా మసులుకోండి!



